# హేమాండ్ పంతు

# (అన్నాసాహెబ్ దభోల్కర్)

## బాబా ఋణానుబంధము

## షిర్డీలో  ఆయన లీలలు



సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019

# హేమాండ్ పంతు

# (అన్నాసాహెబ్ దభోల్కర్)

బాబా చరిత్రను మొట్టమొదటి సారి రచించినది అన్నాసాహెబ్ దభోల్కర్ అతనిని బాబా "హేమాద్పంత్" అని పిలిచేవారు అతడొక పేద బ్రాహ్మణుడు హేమాద్పంత్ మొదట ఒక చిన్న టీచర్ ఉద్యోగం చేస్తూ ఉండేవాడు త్వరలో అతడి సామర్థ్యం గుర్తించిన పై అధికారులు అతనికి త్వరత్వరగా ప్రమోషన్లు ఇచ్చారు అతడు గ్రామ సేవకుడి స్థాయి నుంచి గౌరవ మేజిస్ట్రేట్ స్థాయికి ఎదిగాడు తర్వాత కొంతకాలానికి అతడు బాబాను దర్శించాడు.

కాకాదీక్షిత్ అనే సాయి భక్తుడు అతనికి స్నేహితుడు అతడు బాబా గురించి అన్నా సాహెబ్ దభోల్కర్ చెప్పాడు కాకా దీక్షిత్ బాబా గొప్పతనం గురించి ఎంతగా ఎన్నిసార్లు చెప్పినా అతనికి బాబాను వెంటనే దర్శించాలని బుద్ధి పుట్టలేదు చివరకు ఒకసారి ఎలాగో శిరిడీ చేరాడు అయినా వెంటనే బాబా దర్శనానికి వెళ్ళకుండా బాలాభాటే తో వాదిస్తూ వాడాలో కాలాన్ని వృద్ధా చేశాడు అలా చాలా సేపు గడిచాక వారిద్దరూ బాబా దర్శనానికి మసీదుకు వెళ్ళారు వీరేమి చెప్పకముందే బాబా ఏమిటి వాడాలో వాదించు కుంటున్నారు" అని అడిగారు అంతేకాదు ఆయన అన్నాసాహెబ్ దభోల్కర్ ను చూపించి "ఈ హేమాద్పంత్ ఏమంటున్నాడు ?" అన్నారు ఆ మాటలు విని ఆయన సర్వజ్ఞత్వానికి ఎంతో ఆశ్చర్యపోయాడు దభోల్కర్ అప్పటి నుంచి బాబాపై భక్తి

కలిగింది బాబా అతడిని 'హేమాద్పంత్' అని పిలవడం వల్ల అతనికి ఆ పేరే స్థిరపడి పోయింది.

పూర్వకాలంలో 'హేమాద్పంత్' అనే పేరుగల గొప్ప రాజనీతిజ్ఞుడు, కళాకారుడు, పండితుడు ఉండేవాడు బాబా చమత్కారంగాను మందలింపు గానూ దభోల్కర్ కు 'హేమాద్పంత్' అని పేరు పెట్టారు

అంతటి పాండిత్యము లేకపోయినా ఇతరులతో వాదించి గెలవాలనే కోరిక కలవాడని అలా ఉండకూడదని హెచ్చరించ డానికే బాబా అతనికి ఆ పేరు పెట్టారు బాబా ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని ఆయన బోధను వినయంగా స్వీకరించాడు హేమాద్పంత్ . అంతేకాదు బాబాపట్ల అతని భక్తి రోజు రోజుకూ పెరగసాగింది ఆయన గొప్పతనం గురించి అందరికీ తెలియజెప్పి వారు ఆయనను సేవించు కునేలా చేయాలనే సంకల్పంతో భక్తుల అనుభవాలను సేకరించి  సాయి సచ్చరిత్ర" అనే గ్రంథం వ్రాశాడు హేమాద్పంత్. ఆ గ్రంధానికి బాబా తమ ఆశీస్సులందించారు.

హేమాద్పంత్ ఇలా చెప్పాడు "బాబా పాదాలు మొదటిసారి తాకి నమస్కరించుకున్న క్షణం నుంచీ నా మనస్సు మారిపోయింది కొత్త జీవితం మొదలైంది సమర్ధ సద్గురువైన సాయినాథుని దగ్గరకు నన్ను తీసుకెళ్ళిన కాకాదీక్షిత్ ఋణం నేనెప్పటికీ తీర్చుకోలేను బాబాను దర్శించగానే మన ఆలోచనలన్నీ మారిపోతాయి చెడు ఆలోచనలు ఆగిపోయి మంచి భావాలు మన మనస్సులలో నిండుతాయి ఆయన దర్శనం ఎన్ని జన్మల పుణ్యఫలమో

బాబాను దర్శిస్తే ఆయనే ఈ సకల చరాచర సృష్టి అంతా నిండి ఉన్నారని అర్థమౌతుంది" అలా ఎంతో గొప్ప భక్తుడయ్యాడు హేమాద్పంత్ బాబా సమాధి చెందిన తర్వాత అతడు సాయి సంస్థానంలో ఎంతో సేవ చేసాడు

కొంతకాలం 'సాయి లీల' పత్రికకు సంపాదకుడుగా పనిచేశాడు తర్వాత అతడు వ్రాసిన గ్రంథం "సాయి సచ్చరిత్ర" అనే పేరుతో జగద్విఖ్యాతమైంది

అంతటి ధన్యజీవి హేమాద్పంత్.

వారు వ్రాసిన శ్రీ సాయి సత్చరిత్ర

శ్రీ మోహన్ జగన్నాద్ యాదవ్, ప్రజా సంబంధాల అధికారి, షిరిడి వారి ప్రామాణిక రచన తెలుగు అనువాదం టి. శేలజ, నుండి సేకరణ ఈ క్రింది వివరములు:

శ్రీ సాయి బాబా కి సంబంధించిన సాహిత్యంలో శ్రీ సాయి సచ్చరిత్ర అనే గ్రంధం సర్వ శ్రేష్ట గ్రంధం. 1929 వ సంవత్సరంలో కైలాస వాసి గోవింద రఘునాధ దాభోల్కర్ ఉరఫ్ హేమాద్ పంత్ శ్రీ సాయి సచ్చరిత్రమనే గ్రంధ రచనని పూర్తీ గావించారు. ఈ గ్రంధంలో 53 అధ్యాయాలూ మరియూ 9450 పంక్తులూ వున్నాయి. ఈ గ్రంధ్గంలో శ్రీ గోవింద రఘునాధ దాభోల్కర్ ఉరఫ్ అన్నా సాహెబ్, శ్రీ సాయిబాబా అద్భుత లీలలు, ఉపదేశాలను సంగ్రహించారు. సాయి భక్తులకు ఈ గ్రంధం గీత మరియూ జ్ఞానేశ్వరి అయి వుంది. శ్రీ సాయి బాబా సంస్థానం

మరాఠీ భాషలోనే గాక హిందీ, ఇంగ్లీషు, గుజరాతీ, సింధీ , కన్నడ, తెలుగు, ఉర్దూ, తమిళ , బెంగాలీ, కొంకణీ మొదలైన భాషలలో శ్రీ సాయి సచ్చరిత్రమును సాయి భక్తులకు అందించినది. ఇదేవిధంగా మరాఠీ, హిందీ, తెలుగు, ఇంగ్లిషు మొదలైన భాషలలో శ్రీ సాయి చరిత్ర సి.డి.లు కూడా సాయి భక్తులకు అందుబాటులో వున్నాయి.



# బాబా ఋణానుబంధము

## షిర్డీలో ఆయన లీలలు

విన్నీ చిట్లురి సంకలీకరించిన బాబా' స్ రునానుబంద్ ఆంగ్లగ్రందానికి

తెలుగు స్వేచ్ఛానువాదం: సాయి పాదధూళి చాగంటి సాయి బాబా

ఒకటవ లీల:

దేవ్ బాబా అను అనంత ప్రభు వలవాల్కర్

దేవ్ బాబా తండ్రి రాజారాం కాకా సింధుదుర్గ జిల్లా కి చెందినా వలవాల్ కి చెందిన వారు. అందువలన వారు వలవల్కర్స్ గా పిలవబడేవారు. సత్కుల్ కుదర్ దీక్షర్ కుటుంబానికి చెందినది వారి వంశము. ఆ కుటుంబము ముముక్షతతో కూడిన ఆధాత్మిక తతో నిండివున్నది. రాజారాం కాకా అన్నా సాహెబ్ దాభోల్కర్ కుమార్తె సీతాబాయి అనే కృష్ణ బాయి ని 1916 లో వివాహమాడారు. రాజారాం పనిచేస్తున్న అక్కవుటంట్ జెనెరల్ ఆఫీసు బొంబాయి గిర్గుం లో ఉండడంతో ఆ కుటుంబం అక్కడకు మకాం మార్చుకుంది. రాజారాం వితల్ భక్తుడు మరియూ వర్కరీ సంప్రదాయీ. వర్కరీ సంప్రదాయులు ఆలయం వున్నా ప్రదేశానికి నడిచి చేరుకుంటారు, సాధారణంగా పండరి పురానికి అలాగే చేరుకుంటారు. దేవ్ బాబా నలుగురు సోదరులూ, ఒక సోదరిలలో పెద్ద వాడు. గిర్గుం చాలా దూరంగా వున్న ప్రదేశం కావడంతో ఆ కుటుంబము దాదర్ కి మకాం మార్చుకున్నారు. సీతాబాయి కి ప్రధమ ప్రసవం కావడంతో ఆమె బాంద్రాలో వున్న ఆమె తల్లిదండ్రుల దగ్గరికి వచ్చింది. సీతాబాయి గర్భవతి గా ఉన్నన్నాళ్ళూ ఆమె అస్వస్తత తోనే వుండేది. బహుశః ఆమె వాత సంబందమైన వ్యాధితో బాధపడేది.

దభోల్కర్ భయ పడ్డాడు. శిరిడీకి పరుగు తీసాడు. బాబా తన కుమార్తె అనారోగ్యం గురించి చెప్పాడు. బాబా దభోల్కర్ కి ధైర్యం చెప్పారు. 'బాలన్తపన్ నిర్విఘ్న హోగీ' అన్నారు. అంటే ప్రసవం సుఖప్రదంగా అవుతుంది అని బాబా అభయం ఇచ్చారు. ఆమెకు కొడుకు పుడతాడని కూడా బాబా చెప్పారు. సాయి అభయంతో ఇంటికి చేరుకున్న దాభోల్కర్ బాబా ని ప్రార్ధిస్తూ వుండే వాడు. రాజా రాం కూడా వితల్ భగవానుడని తనకి ధ్యానేశ్వర్ వంటి పుత్రుడ్ని ప్రసాదించమని ప్రార్ధిస్తూ ఉండేవాడు. ప్రసవ సమయం ఆసన్న మైంది.బయట దభోల్కర్ చాలా ఆత్రుతతో ఎదురు చూస్తున్నాడు.

అది 1918 ఏప్రిల్ 13 వ తేదీ. ఎదురుచూసి చూసి దభోల్కర్ తన కూతుర్ని చూసేందుకు లోపలకు వెళ్ళాడు. అక్కడ ఆయన చూసిన దృశ్యము ఆయనను ఆశ్చర్య పరిచింది. పుట్టిన బిడ్డను ఆయన కూతురు ఒక మూలకు విసిరి వేసింది. ఆ బిడ్డను ముద్దులాడడం కానీ పాలివ్వడం కానీ చేయడం లేదు. కానీ బిడ్డ ఆ మూల ఎంతో ప్రశాంతం గా అక్కడ పడి వున్నాడు. దభోల్కర్ ని మరింతగా విస్మయ పరిచిన విషయం ఆ బిడ్డ తల చుట్టూరా వున్నా కాంతి వలయం. ఆ బిడ్డ శరీరం చుట్టూ కూడా ఆవిధమైన కాంతి వలయమే వుంది.

తల్లి తన బిడ్డని తాకడానికి కూడా భయపడుతూ వున్నా పరిస్తితులలో బిడ్డని సాకడానికి కూడా ఆమె అంగీకరించడం లేదు. దభోల్కర్ ఆ బిడ్డను తన చేతుల్లోకి తీసికుని షిర్డీ కి తీసికుని పోయాడు. ద్వారకామాయి కి సరాసరి పోయి ఆ బిడ్డను బాబా పాదాల చెంత ఉంచాడు. కొంత ఆత్రుత తోనూ, బిడ్డ పట్ల తన కుమార్తె ప్రవర్తనకి దుఖం తో వున్న దభోల్కర్ బాబాకి తన కుమార్త ప్రవర్తన గురించి పూర్తిగా వివరించాడు. బాబా ఆ బిడ్డను ఎత్తుకున్నారు. తన

ఒడిలో పడుకో బెట్టుకుని మెల్లి మెల్లిగా జోకోడుతున్నట్లుగా చేసారు. తన బొటన వ్రేలిని బిడ్డ నోటిలోనికి పెట్టి ఆ బిడ్డని సాకారు. ఆ బిడ్డ ఆ వ్రేలిని చీకడంతో పాలు వచ్చాయి.

శ్రీ సాయి సత్చరిత్ర నాలుగవ అధ్యాయంలో బాబా పాదాల వెంట గంగా యమునలు ప్రవహించిన లీలను మనం చదువుకుంటాము. దాసగణు ప్రయాగ పోనవసరం లేదనీ తన పాదాల దగ్గరే గంగా యమునలున్నాయని బాబా చెప్తారు. దాసగణు తన శిరసు బాబా పాదాల చెంత పెట్టిన వెంటనే ఆ బొటన వ్రేళ్ళ నుండి గంగా యమునలు ప్రవహించిన అద్భుతమైన లీల అది. సంస్కృతంలో బొటన వ్రేలిని అంగుష్టము అంటారు. బాల కృష్ణుడు సాధారంగా తన బొటన వ్రేలిని పాలు వస్తున్నాయా అన్నట్లుగా తన నోటిలో పెట్టుకునే దర్శనమిస్తాడు. ఇక్కడ బాబా దేవ్ బాబా ని బాబా తన బొటన వ్రేలిద్వారా పాలిచ్చి సాకారు.

శంకరాచార్యులు వ్రాసిన ప్రభోధ సుధాకరం లో వున్నా అందమైన శ్లోకం అర్ధాన్ని ఇక్కడ ఉదహరిస్తాను. దివ్యమైన గంగా నది విష్ణు భగవానుని పాదాల నుండి భువిపై అవతరించినప్పుడు శివుడు తన శిరసుపై ఆమె ప్రవాహ వేగాన్ని ఆపేందుకు  పెట్టుకున్నాడు. విష్ణు వంటే కృష్ణుడే. ఇక్కడ భావం ఏమిటంటే కృష్ణుడు సత్ చిత్ ఆనందుడు. విశ్వాత్ముడు, బాబా అంటే విష్ణువే లేదా కృష్ణుడే!

దేవ్ బాబా బాబా కృప అన్నివేళలా లభిస్తూ వుండేది. దేవ్ బాబా ప్రాధమిక విద్యాభ్యాసం మరాఠీ లో కొనసాగింది. ఆ తర్వాత ఆయన విల్సన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కి వెళ్ళాడు. కానీ దేవ్ బాబా స్కూల్ కి చాలా తక్కువగా

హాజరయ్యేవాడు. దగ్గరలోనే స్వామి సమర్ధ మతం లో నిత్యం ధ్యాన నిమగ్నుడై ఉండేవాడు. కుర్లా మున్సిపల్ కిర్డే కేంద్ర లో డ్రిల్లు మాస్టారు గా ఉద్యోగం లో చేరాడు. తన విధ్యార్ధులంటే ఎంతో ప్రేమతో ఉండేవాడు. అందరి పట్లా న్యాయంగా ప్రవర్తించేవాడు. ఒకసారి వారి తరగతి లోని ఒక వర్ణానికి చెందినా విద్యార్ధులు దేవ్ బాబా రెండా వర్ణానికి చెందినా విద్యార్ధుల పల్ల ఎక్కువ వివక్ష చూపుతున్నారని ఇతర అధ్యాపకులకి ఫిర్యాదు చేసారు. ఒక అధ్యాపకుడు దేవ్ బాబాకి సరయిన గుణపాఠం చెప్పాలనుకున్నాడు.ఈ లోగా మరికొందరు ఉపాద్యాయులు దేవ్ బాబా కి ఈ విషయం తెలియ చేసారు. దానికి దేవ్ బాబా ఆ ఉపాద్యాయుడు మరునాడు స్కూల్ కి రాదుగా' అన్నాడు. ఆవిధంగానే ఆ ఉపాద్యాయుడు ఆ రోజు సాయంకాలం ఈత కు వెళ్లి నదిలో మునిగి మరణించాడు. ఇది జరిగిన తర్వాత బాబా తనకి సిద్ధులను ప్రసాదించారని దేవ్ బాబా తెలిసికున్నాడు.

అప్పటినుండి తాను ఎవరికోసమూ కాక భగవంతుని కోసమే పని చేయాలని దేవ్ బాబా నిర్ణయించి కున్నారు. ఎన్నో యాత్రలను చేసారు, హిమాలయాలలో ఎక్కువగా గడిపే వారు. హఠ యోగం నేర్చుకుని ఆధ్యత్మికమగా ఎంతగానో ఎదిగారు.

దేవ్ బాబా తల్లి 1945 లో తీవ్ర అవస్తతకి గురయ్యింది. దేవ్ బాబా కి ఆమె ఎంత కాలమో జీవించదని తెలుసు. ఆమె దగ్గరకు వెళ్లి ఆమెకి జపించవలసిన మంత్రాన్ని ఉపదేశించారు. ఆ తరువాత షిరిడీ కి పోయి ధ్యానం లో కూర్చున్నారు. శ్రీ సాయి సత్చరిత్ర పోతీ ని పారాయణ చేయడం ప్రారంభించారు. మధ్యలో వుండగా ఆయనకు ఒక తంతి ఆయన తల్లి పరిస్థితి అసలు బాగా

లేదని వచ్చింది. అప్పుడు బాబా ని ప్రార్ధించి బాబాను ఆమె దగ్గరకు వెళ్ళనా అడిగారు. బాబా వెళ్ళమని చెప్పారు. ఇంత తక్కువ సమయంలో అంత ఎక్కువ దూరం వెళ్లేందుకు బాబా ఎందుకు తనకి అనుమతి ఇచ్చారని అనుకున్నాడు. అద్భుతం జరిగిందక్కడ! బాబా ఆయన ముందు ప్రత్యక్ష మయ్యారు. అతనికి పునర్విశ్వాసం కలిగించారు. ఒక గుర్రాన్ని తెప్పించి సూక్ష్మ రూపంలో తనతో పాటు గా రమ్మని అడిగారు. ఇరువురూ దాదర్ చేరుకున్నారు. తన తల్లిని కలిసాడు. ఆమెకు ప్రశాంతమైన ముగింపు లభిస్తుందని విశ్వాసం కలిగించాడు. ఆమె తన చివరి ప్రస్తానానికి చేరుకోవడానికి బాబా ఏ స్వయంగా వచ్చివున్నారని చెప్పారు. ఆమె ప్రశాంతంగా కన్ను మూశారు. షిరిడీ కి చేరుకున్న దేవ్ బాబా పారాయణ పూర్తీ చేసారు. తన తల్లి మరణం గురించి పారాయణ హాలు లో వున్నా వాళ్లకి దేవ్ బాబా చెప్పినప్పుడు ఆయన మాట ఎవరూ నమ్మలేదు, ఎందుకంటే ఆ సమయమంతా కూడా దేవ్ బాబా పారాయణ హాలు లోనే వున్నారు.

తనతో పాటు గా బాబాను సేవిన్చుకుంటున్న కిశోరి బాయి ని దేవ్ బాబా 1952 లో వివాహమాడారు. అమ్బర్నాత్ వెళ్లి వారి పురాతన గృహంలో నివసించ సాగారు. 1967 లో మొదటి అంతస్తులో మందిరం నిర్మించారు.సప్త ధాతు మూర్తిని ప్రతిష్టించారు.

దేవ్ బాబా కి ఎందరో భక్తులుండేవారు. వారందరినీ తన ఇష్టదేవత సాయిపట్ల భక్తులుగా రూపొందించారు. సంపూర్ణమైన సంతృప్తికరమైన జీవితం గడిపిన తర్వాత దేవ్ బాబా 1994 మే 25 గురువారం వైశాఖ వైద్య అపర ఏకాదశి నాడు

దేవ్ బాబా సమాధి చెందారు. తన గురించి ఎటువంటి కార్యక్రమాలూ, అన్త్యక్రియలూ నిర్వహించ వద్దని దేవ్ బాబా ఆదేశించారు.

(సేకరణ: దేవ్ బాబాంచ చరిత్ర మరాఠీ 26 మే 1996)

సాయి భక్తుల సౌకర్యార్థం అమ్బెర్నాథ్ లోని సాయి మందిరం లోని సప్త ధాతు విగ్రహ దృశ్యాలను ద్వారా సేకరించడం జరిగింది. అమ్బెర్నాథ్ సాయి మందిరం చిరునామా ఋ కూడా ఇక్కడ పొందుపరుస్తున్నాను.

శ్రీ సాయి బాబా మందిర్

కేరాఫ్ శ్రీ సాయి సేవ సంస్థాన్ (రి)

451/452, సాయి సెక్షన్, సర్వోదయ సొసైటీ

అమ్బెర్నాథ్ ఈస్ట్ – 421 501

ధానే జిల్లా, మహారాష్ట్ర

పూజ్య శ్రీ దేవ్ బాబా కుమారుడు డాక్టర్ భాను దాస్ ముంబాయి లో నివసిస్తున్నారు, తన తండ్రి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

